విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 10 మే 2025 | 8 పేజీలు

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ సమావేశంలో నిర్ణయం

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా చేపడుతున్న ఈ నెల 20 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హనుమాన్ పేట దాసరిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వ త్రిక సమ్మెలో భాగంగా పాతబస్తీ రథం సెంటర్ వద్ద నుండి లెనిన్ సెంటర్ వద్ద వరకు ప్రదర్శన అనంతరం లెనిన్ సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువచ్చి కార్మిక వర్గ హక్కులను బడా పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెట్టి కార్మికుల శ్రమను దోపిడీకి గురిచేయాలనే ఉద్దేశంతో విధానాలను దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయి.

రాష్ట్రంలో కార్మిక సంఘాలకు కూడా ఈ పిలుపుని అనుసరించి విజయవాడ నగర రాజధాని ప్రాంతంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు. కావున అన్ని కార్మిక సంఘాల ముందస్తుగా సమ్మె జయప్రదానికి చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

మిగతా 2 లో ...

ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్త : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ జీవనోపాదుల కార్యాచరణ ప్రణాళికపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డిఎ ఆధ్వర్యంలో జీవనోపాదులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేశారు. ఆ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటిలోను ఒకరిని వ్యాపా రవేత్తగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో జీవనోపాదుల కార్యాచరణ ప్రణాళి కను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి ఒక గ్రామం చొప్పున ప్రధానంగా 7 గ్రామాలను ఎంపిక చేసి ప్రయోగా త్మకంగా నూటికి నూరు శాతం పూర్తి స్థాయిలో జీవనో పాధులు కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో చల్లపల్లి మండలం నూకలవారిపాలెం గ్రామాన్ని, గన్నవరం నియో జకవర్గంలో ఉంగటూరు మండలం వెన్నుతల గ్రామాన్ని, గుడివాడ నియోజక వర్గంలో నందివాడ మండలం తుమ్మలపల్లి గ్రామాన్ని, మచిలీపట్నం నియోజకవర్గంలో మచిలీపట్నం మండలంలోని గార్లదిబ్బ గ్రామాన్ని, పెడన నియోజక వర్గంలోని బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామాన్ని, పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కల మండలం ముల్లపూడి గ్రామాన్ని, పెనమలూరు నియోజక వర్గంలో పెనమలూరు మండలం గంగూరు గ్రామాన్ని పైలట్ గ్రామాలుగా ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు. వ్యాపార వేత్తలు అనే అంశం రెండు రకాలుగా తీసుకో వాలని, మొదటిది కిరాణా, టైలరింగ్ తదితర వ్యాపా రాలు చేస్తూ ఉన్న వారికి మార్కెటింగ్ నైపుణ్యాల్లో శిక్షణ చేయూతనిచ్చి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి వ్యాపారం చేసుకునేలా ప్రోత్సహించాల్సి ఉందన్నారు.

మిగతా 2 లో ...

‘ఉపాధి’ వేతనం రూ.700

ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదరి చిలుకూరి డిమాండ్

విశాలాంధ్ర- గంపలగూడెం : ఉపాధి హామీ కూలీలకు కూలి భరోసా, భృతి రూ.12వేలు ఇవ్వాలి. 200 రోజులు పని దినాలు కల్పించి ఒక్కొక్కరికి రోజుకి 700 రూపాయలు కూలి ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గంపలగూడెం మండలంలోని పెనుగొలను, సత్యాలపాడు, మేడూరు, ఊటుకూరు, గాదే వారి గూడెం, ఆర్లపాడు, గొల్లపూడి తదితర గ్రామాలలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పనులు జరుగుతున్న పని ప్రదేశాలకు వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిలుకూరి మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేని కూలీలకు ఉపాధి హామీయే ఆధారంగా జీవిస్తున్న మనకు ఈ ఉపాధి పనులే మనకు ఆసరా కనిపిస్తున్నాయి. కానీ ఈనాటి ప్రభుత్వాలు పొమ్మనలేక పొగపెట్టె తీరుగా పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అందరికీ పనులు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వ

బడ్జెట్‌లో రూ.3లక్షల కోట్ల రూపాయలు కేటాయింపులు జరగాలి. కానీ పాలకులు అరకొర నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేస్తున్నారు. పూర్తిస్థాయి ఉపాధి హామీకి బడెట్‌లో నిధులు మంజూరు చేయడంలో కొర్రీలు పెడుతుంది. కానీ మోదీ ప్రభుత్వం ప్రపంచంలో శతకోటేశ్వర్లకు బ్యాంకుల్లో లక్షల కోట్లకు పైగా అప్పులను రద్దు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఈ పథకానికి మోదీ ప్రభుత్వ నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం చూపుతుంది. నాలుగువారాలకు మించి ఎక్కడా కూడా పనులు కల్పించుటలేదు. పనిచేసిన వారంటూ వారంకూలి వేతనాలు ఇవ్వాలని, చట్టం చెబుతున్న అవి ఎక్కడ అమలవడం లేదు. ఇలా వారాలకు వారాలు గడచిన గాని వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతుకుతాం. ప్రజా ప్రతినిధుల జీతాలు వేలకు వేలు పెంచుతున్నారు కానీ, ఉపాధి కూలీలకు కేవలం ఏడు రూపాయలు మాత్రమే పెంచారు. ఈ ప్రభుత్వాలు ప్రజలను బిక్ష గాళ్లుగా చూస్తున్నారు. కూలీలకు పనిముట్లు చాలా ఏళ్లుగా ఇవ్వటం లేదు. ప్లే స్లిప్పులు ఇవ్వటం మానేశారు. టెంట్లు, మెడికల్ కిట్లుఇవ్వటంలేదు. మేట్లకు పారితోషకం మానేశారు. పథకాన్ని రద్దు చేయకుండానే ఇన్ని సమస్యలతో ఈ పనులు చేస్తామ లేదని మనమే పనులకు దూరం అయ్యేలా ఈ చర్యలకు ప్రభుత్వాలు పాల్పడుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల కొనుగోలు శక్తి పెరగాలంటే ఉపాధి పనులు ఒక్కొక్కరికి 200 రోజులు పెంచి ఒక్కొక్కరికి రూ.700లు కూలి ఇస్తేనే జీవించగలరని సుప్రీంకోర్టు సైతం తెలిపింది. వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బేకాఖతర్ చేయటం లేదు. అందుకే మనం ఉద్యమాలు చేయడం. యూపీఏ ప్రభుత్వ కాలంలో కమ్యూనిస్టుల, వ్యవసాయ కార్మిక సంఘాల ఒత్తిడి ఫలితంగా వచ్చిన ఈ పథకాన్ని మనమే రక్షించుకోవాలి. నిత్యవసర వస్తువుల ధరలు ప్రభుత్వాలు తక్షణమే పేదలకు అందుబాటులోకి తీసుకురావాలి. పెరిగిన ధర వరుల అనుగుణంగా ఉపాధి కూలి రేట్లు ప్రభుత్వం పెంచాలి.

మిగతా 2 లో ...

వరికపూడిసెల ప్రాజెక్టును పూర్తిచేయాలి

- ప్రజలకు సాగు, తాగునీరు కల్పించాలి
- సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలి
- పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-బొల్లాపల్లి: వరిక పూడిశెల ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి బొల్లాపల్లి మండలంతో సహా నాలుగు మండలాల ప్రజలకు తాగు సాగునీరు వెంటనే కల్పించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలంలో బొల్లాపల్లి గ్రామ సెంటర్లో జరిగిన సిపిఐ మం డల మహాసభకు మండల కార్యదర్శి పిన్ని బోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి గత కార్యక్రమాలు వివరించగా, సభ ప్రారంభానికి ముందుగా ఎర్రజెండాను సీనియర్ నాయకులు కామ్రేడ్ ఇరగబోయిన కోటేశ్వరరావు ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మన జిల్లాలో కూడా సమ్మెను విజయవంతం చేయా లని కార్మికులకు రైతు వర్గానికి విజ్ఞప్తి చేశారు. వరిక పుడిశల ప్రాజెక్టును తక్షణమే పనులు ప్రారం భించి పూర్తి చేయాలని, నాగార్జున సాగర్ శంకుస్థాపన సమయంలో ఖాళీ చేసిన గ్రామాలకు, ఆ దిగువ మండలాలు వెల్దుర్తి, దుర్గి, కారంపూడి బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాల గ్రామీణ ప్రాంతాలకు సాగు తాగునీరు అందించాలని, నాగార్జునసాగర్ కుడి కాలువ నీరు ప్రక్కగుండ ప్రవహి స్తున్నప్పటికిని ఆయా ప్రాంతాలలో 1000 అడుగుల బోరు బావులు వేసిన ప్పటికీ మంచినీరు లేక సాగునీరు లేక ప్రాంత ప్రజలు, నీరు లేక పశువులు అల్లాడి పోతు న్నారని నేటికీ కూడా ట్యాంకర్లతో

మిగతా 2 లో ...

ఆర్మీ జవాన్‌కు ఏఐఎస్ఎఫ్ నివాళి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ ఎం.మురళి నాయక్ చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని ఎస్ఎఫ్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బందెల నాసర్‌జీ మాట్లాడుతూ దేశం కోసం వీర మరణం పొందిన మురళి నాయక్‌కు జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ప్రణీత్, అజయ్, వెంకట్, డేవిడ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

'ఉపాధి' వేతనం రూ.700

పెంచిన పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్ ధరలను తగ్గించాలి .శ్రామికులకు ప్రభుత్వాలు రోజు, రోజుకు పేదలపై భారాలు మోపుతూ ప్రస్తుత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ విధానాలు పెద్దలకు రుణాలు, పేదలకు భారాలు మోపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు షేక్ .నాగులు మీరా, స్థానిక నాయకులు . గౌరరాజు రామకృష్ణ, పి.రవి, ఎన్. వెంకటేశ్వర్లు, శ్రీను, ఎస్ కే. కరీముల్లా, పంది నాగశ్రీను, బి .వీరాంజనేయులు, బి. కృష్ణకుమారితదితర ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్త : కలెక్టర్

కొత్త వారికి వ్యవసాయ, వ్యవసాయేతర రంగంలో ఆశక్తి ఉందో తెలుసుకుని ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు అందించి అందుకు సంబందించిన వ్యాపార యూనిట్లు నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. జూన్ మొదటి వారంలో పెద్ద ఎత్తున కొత్తగా వ్యాపార యూనిట్లు నెలకొల్పేందుకు సంసిద్ధం కావాలన్నారు. ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన గ్రామాలను ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దాక గ్రామాల ప్రజలు కూడా అదేవిధంగా వ్యాపారవేత్తలు కావడానికి ముందడుగు వేస్తారన్నారు. బ్యాంకులు రుణాలివ్వడం ముఖ్యం కాదని, లబ్ధిదారులు తప్పనిసరిగా సంబందిత యూనిట్లు నెలకొల్పి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వీలైనన్ని ఎక్కువ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి. హరిహరనాథ్, జిల్లా పశుసంవర్థక అధికారి చిన నరసింహు లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం. వెంకట్రావు, వ్యవసాయ అధికారి మనోహర్, మత్స్య శాఖ అధికారి నాగరాజు, బీసీ కార్పొరేషన్ ఈడి శంకర రావు, ఏపిఎంఐపి పిడి. విజయలక్ష్మి, పర్యాటక అధికారి రామలక్ష్మణ్ ఎల్డిఎం. రవీంద్రారెడ్డి, ఏపిసిఎఫ్ఎస్ బృంద నాయకులు అనూష తదితర అధికారులు పాల్గొన్నారు.

వరికపూడిసెల ప్రాజెక్టును తక్షణమే పూర్తిచేయాలి

కొన్ని ప్రాంతాలకు నీరు అందించడం జరుగుతోందని అన్నారు. మండలంలోని గ్రామాల చెరువులను నింపి మంచినీటి కుళాయిల ద్వారా పరిశుభ్రమైన తాగునీరు అందించాలని భూములకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం, ఇళ్ల స్థలాలు ఇళ్లు లేని నిరుపేదలకు స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. అర్హులైన వారందరికీ వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు ఎత్తివేయాలని పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని అధిక ధరలతో సతమతమవుతున్న ప్రజలకు ధరలు తగ్గించి వేసులుబాటు కల్పించాలని, మండలంలో ఎండుమిర్చి పండించిన రైతులకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురించాయని దీనిని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తక్షణమే కల్పించుకొని క్వింటా మిర్చికి కనీసం 16,000 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమా వేశంలో సైదావలి షేక్ కొండ్రముట్ల చిన్న సుభాని, కొప్పరపు మల్లికార్జునరావు, కండే నాసరయ్య, ఇరగబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొని మండల ంలోని సమస్యలపై మాట్లాడారు. మహాసభ ఏకగ్రీవంగా ఈ క్రింది తీర్మానాలు ఆమోదించింది. 1. మండలంలోని బండ్లమోటులో ఉన్న సీసపు గనిని పునః ప్రారంభించాలని. 2. వరిక పూడిసెల ప్రాజెక్టును తక్షణమే ప్రారంభించి పనులు చేపట్టాలని. 3. ఈ ఎండాకాలం మండలంలో తాగునీటి ఎద్దడిని యుద్ధ ప్రాతి పదికన ఆదుకొని ప్రజల దాహార్తి తీర్చాలని, 4. తాగునీటి సాగునీటి శాశ్వత పథకాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం మహాసభ ఏకగ్రీవంగా 9 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నిక చేశారు. మండల కార్యదర్శిగా పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా షేక్ సైదా వలి, నక్కామోహన్‌లను ఆరుగురు కమిటీసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏవిరావు, దుర్గారావు, నారాయణ, ఐఎఫ్టియూ నాయకులురామకృష్ణ, శంకర్, టీయూ సీఐ నాయకులు ప్రసాదు, ఎమ్.ఎల్ నాయకులు లక్ష్మణ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు టీ తాతయ్య, నగర అధ్యక్షులు కె. ఆర్.ఆంజనేయులు, నగర నాయకులు కంచర్ల నాగేశ్వరరావు, మన్నెం సుబ్బయ్య, సీహెచ్ వి రమణ, బుద్దె రాజా, ఆర్. ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలంలో నీ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ప్రజలు తమకు ఉన్న సమస్యలు ఆయన దృష్టికి అర్జీ రూపంలో అందజేశారు. దానికి సంబంధిత శాఖ అధికారులతో వీలైనంత త్వరగా పరిష్కారం కోసం ఆయన కృషి చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి, సిపిఎం నాయకులుమీసాల. గోపి, ఎం. కుటుంబరావు, నాళ్ల. చిన్న సత్యంబాబు, మీసాల. గోపాలరావు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

తనిఖీలు చేస్తున్న రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారత్ - పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురువారం రాత్రి ఆర్పీఎఫ్, జిర్పీఎఫ్ బృందాలు విజయవాడ రైల్వేస్టేషన్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. గవర్నమెంట్ రైల్వే పోలీసు(జీఆర్పీ) సీఐ జె.వెంకట రమణ, ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ కోట జోజి ఆధ్వర్యంలో సిబ్బంది, డాగ్ స్క్వాడ్లతో 5 బృందాలుగా ఏర్పడి స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫాంలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, వెయిటింగ్ హాల్స్, టికెట్ కౌంటర్లు, బుకింగ్ ఆఫీసులు, పార్శిల్ ప్రాంతంతో పాటుగా ఔటర్‌లో ఉన్న పూల మార్కెట్, డీజిల్ లోకో షెడ్ ప్రాంతాల్లో బ్యాగులు సోదాలు చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించారు. అన్ని సీసీకెమెరాల పనితీరును పర్యవేక్షించారు. ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్‌ల మధ్య జరుగు ఉద్రిక్తల నేపథ్యంలో భారతదేశం పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ చర్య జరిపినందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాక్ డ్రిల్ ద్వారా ప్రయాణికులలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు మేరకు రైల్వే ఐజి రవి ప్రకాష్ సూచనలు రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేట్టామన్నారు. పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించి వారి వద్ద ఉన్న గుర్తింపు ఆధారాలను పరిశీలించారు. ఒంటరిగా బ్యాగ్లతో ఉన్నవారిని విచారించి వారి వద్ద ఉన్న బ్యాగ్లను తనిఖీలు చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని వివరాలు తెలుసుకుని అక్కడ నుంచి పంపించి వేశారు. పోలీసు సిబ్బందితో కలసి అన్ని ప్లాట్ఫారాలలో తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న టిక్కెట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అనుమానిత వ్యక్తులు గాని బ్యాగులు, వస్తువులు గాని కనబడిన వెంటనే 139 కు, రైల్వే పోలీస్ అధికారులకు తెలియజేయమని సిఐ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఆర్పీఎఫ్ సిఐ ఫతే ఆలీ బేగ్,సిబ్బంది కుడా పాల్గొన్నారు.

ఊటుకూరు సీపీఐ గ్రామ శాఖ 26వ మహాసభ

విశాలాంధ్ర-గంపలగూడెం : సీపీఐ ఊటుకూరు గ్రామశాఖ 26వ మహాసభ ఊటుకూరులోని సీపీఐ కార్యాలయంలో మల్లాది కృష్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగులు మీరా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వంరావు, సిద్దికొండలరావు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు. ఊటుకూరు సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శిగా సిద్ది కొండలరావు, సహాయ కార్యదర్శిగా భూలోకరావు, వీరితో పాటు మరో ఏడుగురితో నూతన కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి: 4న ఆదివారం ఉదయం బాపట్ల జిల్లా కొల్లూరు మండలం గాజులంక గ్రామంలో పిడుగులుతో పాటు ఈదురుగాలతో కూడిన వర్షం పడిన సమయంలో కృష్ణాజిల్లా మొవ్వ మండలం కోసూరు గ్రామానికి చెందిన వెల్డింగ్ వర్కర్ మాతంగి సుప్రదీప్ ఆ పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నుండి రూ.4 లక్షలు చెక్‌ను శుక్రవారం వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కొల్లూరు ఎమ్మార్వోతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

కారెన్స్ క్లావిస్‌కి బుకింగ్‌లు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : కారెన్స్ పోర్ట్‌ఫోలియోకు తాజా జోడింపుగా కారెన్స్ క్లావిస్‌ను ఆవిష్కరించినట్లు ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా ప్రకటించింది. దీనికి గాను శుక్రవారం అర్ధరాత్రి నుంచి బుకింగ్లు ప్రారంభం అవుతున్నట్లు కియా ఇండియా స్టేట్ విభాగ డైరెక్టర్ గ్వాంగు లీ చెప్పారు. పెద్ద, బోల్డ్, విశాలమైన 3రో వాహనంగా ఇది రూపుదిద్దు కుందన్నారు. కారెన్స్ క్లావిస్ నేటి పెద్ద, ఆధునిక కుటుంబాల కోసం రూపొంది ంచబడిందని, ఎంపీవీలు, ఎస్‌యూవీల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. ఇది అధునాతన సాంకేతికత, భద్రత, భవిష్యత్తుకు అను గుణంగా సాగే సౌందర్యంతో సౌకర్యం, స్పేస్, బోల్డ్ డిజైన్‌ను మిళితం చేస్తుందని, క్లావిస్ అనే పేరు లాటిన్ పదబంధం క్లావిస్ ఆరుయా నుండి వచ్చిందని, కారెన్స్ క్లావిస్‌తో, కియా కొత్త తరం కుటుంబాల ఆకాంక్షలను ప్రతిబింబించే వాహనాన్ని అందిస్తోందన్నారు. లోతైన పరిశీలనలు, ఆలోచనాత్మక డిజైన్, అత్యుత్తమ ప్రపంచ సాంకేతికతను మిళితం చేస్తోందని, అరంగేట్రం నుండి కూడా కియా కారెన్స్ భారతదేశంలో ఫ్యామిలీ కార్ల విభాగాన్ని పునర్నిర్వచించిందన్నారు. కేవలం మూడేళ్లలోనే 2 లక్షలకు పైగా కుటుంబాల నమ్మకాన్ని సంపాదించిందని, భారతీయ కుటుంబాల పట్ల కియా లోతైన అవగాహనలో నుంచి వచ్చిందే కారెన్స్. స్పేస్, సౌకర్యం, భావోద్వేగ ఆకర్షణతో అందరి మనస్సులను తాకింది. కారెన్స్ క్లావిస్ అనేది కియా యొక్క ఫ్యామిలీ ఫస్ట్ కథలో సహజమైన తదుపరి అధ్యాయం అన్నారు. ఇది అభివృద్ధి చెందుతున్న జీవనశైలి, ఆకాంక్ష లకు ప్రతిస్పందనగా సృష్టించబడిందని చెప్పారు.

ఎంటీఎస్ టీచర్లు సర్వీసు పునరుద్ధరణ

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రభుత్వ పాఠశాలలోకనీసవేతనం(ఎంటిఎస్)పై పని చేస్తున్న 1998, 2008 డిఎస్సీ ఉపాధ్యాయులు కాంట్రాక్టును ప్రభుత్వం పునరుద్ధ రణ చేసింది. ఈ ఏడాది జూన్ 1నుంచి 2026 ఏప్రిల్ 30వరకు 11నెలల కాలా నికి సర్వీసు రెవిన్యూల్ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి కోనశశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పట్టణాభివృద్ధి కూటమితోనే సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నందిగామ: మంచి పరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమ వుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం స్థానిక బాబు జగజీవన్‌రావ్ భవన్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు ఏర్పాటుచేసిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఏర్పాటైన తొలినాళ్లలోనే నందిగామ పటణాభివృద్ధికి మూడు కోట్ల నిధులను మంజూరు చేశామని పేర్కొన్నారు. వేసవి రీత్యా పట్టణ ప్రజలు మంచినీటి సౌకర్యాల కోసం ఎటు వంటి ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. సమావేశంలో పలు అభివృద్ధి కి సంబంధించిన బిల్లులను కౌన్సిల్ ఆమోదించింది కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల పై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-పమిడిముక్కల: బాల్య వివాహాలు, చదువులు పై బాలికలకు అవగాహన కల్పించటమే కిశోర వికాసం ఉద్దేశ్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.ఉషా అన్నారు. పమిడిముక్కల 2 అంగన్వాడీ కేంద్రంలో కిశోర వికాసం, బాలికలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రతి సచివాలయ పరిధిలో ఐదుగురితో గ్రూపు సభ్యులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్నతనంలో వివాహాలు చేయటం వలన వారికి వచ్చే ఆనారోగ్య పరిస్థితులు వివరించారు. కాగ పామర్రు ఐసిడిఎస్ పరిధిలోని ధూళీపూడిపాలెం (ఓసి), మర్రివాడ (ఎస్సీ) అంగన్వాడీ సహాయకులు ఖాళీలు భర్తీ చేస్తారని దీనికి వివాహితులైన మహి ళలు, పదవ తరగతి ఉత్తీర్ణత పొందాలని కుల ధృవీకరణ పత్రం ఆధార్ పాన్ కార్డులు నివాస ధ్రువీకరణ పత్రాలు మే 17 లోపు పామర్రు ఐసిడిఎస్ కార్యాల యంలో అందజేయాలన్నారు. ఎం.ఎస్.కె.స్రవంతి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక 29వ వార్డులో ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, ఇతర అధికారులు, కూటమి నేతలతో కలిసి సచివాలయంలో ప్రజల నుండి సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పలు సమస్యలను ఎమ్మెల్యే రాము తక్షణమే పరిష్కరించారు. ఆర్థికపరమైన సమస్యలను త్వరగతినే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గుడివాడ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు శొంఠి రామకృష్ణ, పంద్రాజు సాంబశివరావు, పొలాసి ఉమా, కంచనపల్లి సుబ్రమణ్యం సుభాషిని, సచివాలయం సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

వినూత్న ఆవిష్కరణలను అమలు చేయండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వినూత్న ఆవిష్కరణలను విజయవాడ కార్పొరేషన్‌లో కూడా అమలు చెయ్యాలని దక్షిణాది రాష్ట్రాలకు విజ్ఞాన యాత్రలో వెళ్ళిన కార్పొరేటర్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రని కోరారు. దక్షిణాది రాష్ట్రాలకు విజ్ఞాన యాత్రలో వెళ్ళిన కార్పొరేటర్లు బృందం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం కమిషనర్‌ని కలిశారు. విజ్ఞాన యాత్రలో భాగంగా కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని బెంగళూరు, మైసూరు, మదురై, నాగర్ కోయిల్, తిరువనంతపురం, కొచ్చి నగరపాలక సంస్థలను పరిశీలించిన వినూత్న ప్రాజెక్టులను కమిషనర్ ధ్యానచంద్రకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ఆయా నగరాల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీశైలజరెడ్డి, వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు మొహమ్మద్ ఇర్ఫాన్, నిర్మలకుమారి, మల్లీశ్వరి, వీఎంసీ అదనపు కమిషనర్ చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత విజయవాడగా మార్చాలి

- చిన్న వయస్సులో దారితప్పున్న యువత...
- లంకా గోవిందరాజులు

విశాలాంధ్ర-విజయవాడ: గంజాయి రహిత విజయవాడగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఐవైఎఫ్ నేత లంకా గోవిందరాజులు కోరారు. శుక్రవారం దాసరిభవన్‌లోని ఏఐవైఎఫ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని చిట్టినగర్‌కు చెందిన శివాజీ, లక్ష్మి దంపతులు అల్లరి ముద్దుగా పెంచుకున్న తన కుమారుడు గంజాయికి బానిసపై తల్లిదండ్రులపై పలుమార్లు దాడికి పాల్పడటం కలిచివేసిందన్నారు. దీంతో తల్లిదండ్రులు కడుపుకోత వర్ణనాతీతమని ఈ పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అయోమంలో ఉండిపోయారని అన్నారు. కేవలం రూ. 20 ఇవ్వలేదని తల్లిదండ్రులను చెల్లిని విచక్షణ రహితంగా దాడి చేసి ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిజ్, ఇతర సామాన్లు ధ్వంసం చేసి మీ సంగతి మళ్ళీ వచ్చి చూస్తానని చెప్పి వెళ్ళిపోయాడుని తెలిపారు. పలు వాట్సప్ గ్రూపులో చెక్కర్లు కొడుతూ చివరికి 2 టౌన్ పోలీసులకు చేరిందన్నారు. వెంటనే స్పందిం చిన పోలీసులతో పాటు ఏఐవైఎఫ్ బృందం లంకా గోవిందరాజులు, కంచర్ల భార్గవ్, సింగం శెట్టి మోహన్ ప్రసాద్, లంకే సాయి, మాజీ కార్పొరేటర్ డివి రమణబాబు తదితరులతో పాటు ఘటనా స్థలానికి చేరుకోవడం జరిగింద న్నారు. తల్లిదండ్రుల పరిస్థితి గందరగోళంగా ఉందన్నారు. కేబీఎన్ కళాశాల వెనుక ఉన్న యువకుడు బాలజీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఏసీపీ దుర్గారావు నేతృత్వంలో పోలీస్ స్టేషన్లో ఆ యువకుడు కౌన్సి లింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గంజాయి తీసుకునే వారిని గుర్తించి, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు లేదా 112 ఫోన్ చేయవలసిందిగా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్,గంజాయి రహిత విజయ వాడగా కృషి చేసేందుకు ఏఐవైఎఫ్ నిరంతరం ప్రజల్ని చైతన్యం చేస్తుందని తెలిపారు.

"బంగారు ఆభరణం" బహుకరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కూచిపూడి లోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని బాలా త్రిపుర సుందరి అమ్మవారికి శుక్రవారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో స్థిరపడిన కూచిపూడి వాస్త వ్యులు ఆకుల శ్రీనివాసరావు, శివస్వప్న దంపతులు రూ. 21,500లు విలువగల బంగారు ముక్కు పుడక(ఆభరణం)ను బహుకరించారు. దేవాలయ పాలకమండలి సభ్యులు భాగ వతుల బాలకృష్ణ ప్రసాద్ (కార్యదర్శి), పసుమర్తి నారాయణ మూర్తి (ఉపాధ్య క్షులు) చేతుల మీదుగా అర్చకుడు పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మకు అందజేశారు.

దుర్గగుడి ఈవోగా శీనా నాయక్ బాధ్యతలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంకు నూతన కార్యనిర్వహణాధికారిగా శీనా నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరి ంచారు. తొలుత అమ్మవారిని దర్శిం చుకొని, వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఈవో ఛాంబర్ లో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆలయ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. భక్తుల కల్పిస్తున్న సౌకర్యాల వివరాల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. అన్ని విభాగా లను పరిశీలించారు. భక్తులతో అనుబంధం గలిగిన ముఖ్యమైన విభాగాలైన అన్నప్రసాదం తయారీ, లడ్డు, పులిహోర ప్రసాదం తయారీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నప్రసాదం తయారీకేంద్రంలో స్టాక్ రిజిస్టర్ పరిశీలించి, దిట్టం వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్న ప్రసాద శాలలో వినియోగించే బాయిలర్స్ మర్మమత్తులు గురించి సిబ్బంది కార్యనిర్వహణాధికారికి వివరించారు. ఈ సమావేశంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శ్రీ కోటేశ్వరరావు, శ్రీ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

In the Court of the XII th Addl District Judge at Vijayawada
MVOP 226/2023
Between:
పెంద్ర శ్రీను @ శ్రీనివాసరావు - పిటీషనరు
మరియు
నల్లా పెంటారావు - రెస్పాండెంటు
రెస్పాండెంటు: నల్లా పెంటారావు, తండ్రి నరసింహారావు, డ్రైవర్ మరియు ఓనరు ఆఫ్ ఆటో, ఆర్/ఓ. 4-9-16/3, కాశపర్తివారి వీధి, లంబాడీపేట, విజయవాడ.
పై నెంబరు గల పిటీషనును పిటీషనరుకు రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు నష్ట పరిహారం కోరుతూ దాఖలు చేయగా మీయొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది. 12-5-2025, ఉ॥ 10.30ని॥ వాయిదా అయి ఉన్నది. కావున మీరుగాని, మీ లాయరు గారి ద్వారాగాని హాజరై మా ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానింపబడును.
(By Court Order)
ఐ. మురళీకృష్ణధర్, ఎం.ఎ., ఎల్.ఎల్.ఎం,
న్యాయవాది, విజయవాడ.
సెల్ : 9246474096

వార్షిక సర్వసభ్య సమావేశము
నోటీసు
సుజన్ వికాస్ పరస్పర సహాయ సహకార పొదుపు మరియు పరపతి సంఘం లి॥ సభ్యులకు తెలియజేయునది ఏమనగా తేది : 24 మే 2025 సంఘం యొక్క యూనిట్ ఆఫీసు ఇ.నెం.6-32, శ్రీ చైతన్య జూ॥ కాలేజ్ దగ్గర, టీచెలర్ నగర్, పోరంకి - 521137, పెనమలూరు మం॥, కృష్ణాజిల్లా నందు ఉ॥ 11.00గంటలకు నిర్వహించబడు వార్షిక సమావేశమునకు హాజరు కావలసినదిగా మనవి.
ఇట్లు
CEO

ప్రజల సమస్యలను తెలిపేందుకు "డయల్ యువర్ ఎస్పీ"

విశాలాంధ్ర బ్యూరో- మచిలీపట్నం : కృష్ణాజిల్లా ప్రజలకు సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి ఫిర్యాదులు సమర్పించడానికి రాలేని ప్రజల కొరకు ఈ శనివారం 10వ తేదీ ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీ ఫోన్ ద్వారా తెలుపుకునే అవకాశాన్ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధం రావు కల్పించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను 9440796400 నెంబరుకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

గుండెపోటుతో ఉపాధిహామీ కూలీ మృతి

విశాలాంధ్ర-ఉయ్యూరు: బోళ్లపాడులో ఉపాధిహామీ కూలీ బాణావత్ వాలీ నాయక్ (62) గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న పంటబోదె తవ్వు పనికి శుక్రవారం తోటి కూలీలతో కలసి వెళ్లి పనిచేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. సహచర కూలీలు అధికారులకు సమాచారం తెలియచేసి అతనిని ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. సమా చారం అందుకున్న ఎంపీడీఓ జీఎస్వి శేషగిరిరావు వాలీనాయక్ మృతదేహాన్ని సందర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలిం చారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా సాయం అందేలా చూస్తా నని తెలియజేశారు.

వేసవిలో ఐఆర్‌సీటీసీ పర్యాటక ప్రాంతాలకు ప్యాకేజీలు

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : కుటుంబ సభ్యులతో కలసి తీర్థయాత్రలు, పర్యాటక ప్రదేశాలను ఎటువంటి కష్టం లేకుండా హాయిగా చూసి రావలనుకునే వారికి కోసం రైల్వే క్యాటరింగ్& టూరి జం కార్పొరేషన్ (ఐఆర్‌సీ టీసీ) వివిధ పర్యాటక ప్రాంతాలకు పలు రైళ్ళను ప్రవేశపెట్టింది అని ఐఆర్‌సీ టీసీ డిప్యూటి జనరల్ మేనేజర్ కిషోర్ సత్యా తెలిపారు.విజయవాడలోని వారి కార్యాలయంలో శుక్రవారం ఏరియా మేనేజర్ సీ.హెచ్. బాలాజితో కలసి వాటి విరాలను విలేకరులకు వివరించారు. ఈనెల 22 నుంచి ఈ యాత్ర ప్రారంభం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల గుండా ఈ రైలు ప్రయాణిస్తుంది. విజయవాడ, గూడూరు, ఖమ్మం, కాజీపేట, నెల్లూరు, ఒంగోలు, రేణిగుంట, సికింద్రాబాద్, తెనాలి, వరంగల్ స్టేషన్లలో ఈ రైలు ఎక్కొచ్చు. ప్రయాణం అనంతరం ఆయా రైల్వేస్టేషన్లలో దిగే వెసులుబాటు ఉంది. ఈ టూర్ మొత్తం ఎనిమిది రాత్రులు, తొమ్మిది పగళ్లు కొనసాగుతుంది. టూటైర్ ఏసీ, త్రీటైర్ ఏసీ, స్లీపర్ క్లాసుల్లో ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్ ధరలు రూ.14,700 నుంచి మొదలవుతాయి ఇతర వివరాలు కోసం వెబ్‌సైట్ www .irctctourism.com,విజయవాడ ఐఆర్‌సిటీసి కార్యాలయంలో 9281495848,9281030714, సంప్రదించాలన్నారు.

యువకుని అనుమానాస్పద మృతి

- ఆగ్రహంతో గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర- విస్సన్నపేట : ఒక యువకుడు ఉరి వేసుకున్న స్థితిలో మృతి చెందగా, ఇందుకు కారకులను అరెస్టు చేయాలంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగిన సంఘటన శుక్రవారం మండలంలోని పుట్రేల గ్రామ ంలో జరిగింది. వివరాల్లోకి వెళితే...పుట్రేల గ్రామానికి చెందిన వెల్లంకి నవీన్(23) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో విస్సన్నపేటలో అగ్నిమాపక శాఖలో ఉద్యోగిగా ఉండి, పుట్రేల గ్రామానికి చెందిన మహిళను వివాహం చేసుకున్న జంపుల సుబ్బారావు నవీన్‌కు పరిచయమయ్యారు. ఈ పరిచయంతో నవీన్ నుంచి సుబ్బారావు పలు దఫాలుగా నగదు అప్పు తీసుకున్నారు. అతని సొంత నగదుతోపాటు నవీన్ తనకు గ్రామంలో పరిచయం ఉన్న మరికొందరి వద్ద సైతం హామీగా ఉండి సుబ్బారావుకు అప్పులు ఇప్పించినట్లు నవీన్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ విషయమై చెల్లించాల్సిన నగదు గురించి ప్రశ్నించగా, సుబ్బారావు ముఖం చాటేశారని, పుట్రేల గ్రామంలోనే నివసిస్తున్న సుబ్బారావు అత్తమామలను ప్రశ్నించినా సరైన సమాధానం రాలేదని తెలిపారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన నవీన్ శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ స్థానిక మారెమ్మ దేవాలయం సమీపంలో విస్సన్నపేట-తిరువూరు ప్రధాన మార్గంపై బైఠాయించి, ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న విస్సన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణ సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకుని, మృతుని కుటుంబసభ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించారు. నవీన్, సుబ్బారావుల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను ఈ సందర్భంగా మృతుల కుటుంబసభ్యులు ఎస్ఐ రామకృష్ణకు చూపారు. పూర్తిస్థాయిలో విచారించి, న్యాయం చేస్తానని హామీ ఇవ్వటంతో ఆందోళన ముగిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి, విచారణ చేపట్టారు.

12న బుద్ధ జయంతిని జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఘంటసాల : దేశ విదేశాలకు జ్ఞాన బిక్ష పెట్టిన ప్రాచీన బౌద్ధ క్షేత్రం ఘంటసాలలో ఈ నెల 12వ తేదీ బుద్ధ జయంతి మహోత్సవం రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మకత- సంస్కృతి సమితి భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహి ం చనున్నట్టు స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఘంటసాలలో శయన బుద్ధ ప్రాజెక్టును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు సందర్శించారు. బుద్ధ జయంతి ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడుతూ బౌద్ధుల కాలంలో మహా విద్యాసంస్థగా విలసిల్లిన మహా చైత్యంలో లభించిన ప్రాచీన బౌద్ధ విగ్రహాలు పారిస్, చెన్నై, ఘంటసాల మ్యూజియంలలో ఉన్నాయన్నారు. ప్రపంచంలో ప్రతిబౌద్ధ భిక్షువు తప్పనిసరిగా సందర్శించాలని భావించే ఘంటసాల బౌద్ధ క్షేత్రంలో 12న బుద్ధ జయ ంతి మహోత్సవం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగేయాలి
- కలెక్టర్ డా॥ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరైన స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగులేస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ, మెప్మా ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాలకు చెందిన 70 మంది మహిళలు కృష్ణాజిల్లా, సూరంపల్లిలోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏఎల్ఈఏపీ) పారిశ్రామిక ఎస్టేట్‌ను సందర్శించారు. వీరిలో ఇప్పటికే యూనిట్లు ప్రారంభించి నడుపుతున్న వారితో పాటు భవిష్యత్తులో పరిశ్రమలను స్థాపించాలనుకునే మహిళలు ఉన్నారు. ఏఎల్ఈఏపీ చేయూతతో ప్రారంభమైన పారిశ్రామిక యూనిట్ల యజమానులతో మహిళ లకు అవగాహన కల్పించారు. శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్, శ్రీ సహస్ర ఇండస్ట్రీస్, హెచ్‌వీ ఆగ్రో టెక్, కోనా ఫుడ్స్, గ్రామీణ, రమ్య గార్మెంట్స్ తదితర యూనిట్ల యజ మానులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒకవ్యాపారాన్ని ప్రారంభించడానికి ముందస్తు సన్నద్ధత పరంగా తీసుకో వాల్సిన జాగ్రత్తలు, వనరుల సమీకరణ, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, నైపుణ్యశిక్షణ, సాంకేతిక మద్దతు, సంప్రదాయ, అధునాతన మార్కెటింగ్ సౌకర్యాలు, ఈ-మార్కెటింగ్ తదితరాల పై స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించారు. పారిశ్రామిక యూనిట్ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, వాటిని ఎదుర్కొనేందుకు అను సరించాల్సిన వ్యూహాలు తదితరాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శని కతతో ప్రభుత్వం ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్తోందని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించేందుకు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా డీఆర్ డీఏపీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఛైర్‌పర్సన్ కె.కనకదుర్గ పాల్గొన్నారు.

కోగంటి శేషయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కోగంటి శేషయ్య 25వ వర్ధంతి సందర్భంగా పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్య క్రమంలో కోగంటి శేషయ్య అన్నపూర్ణమ్మ దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, కోగంటి వెంకటేశ్వరరావు, పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పైడయ్య, నగర కార్యవర్గ సభ్యులు మండలపు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

విజయ్ కుమార్ ఆశయ సాధనకు కృషి : నార్ల

విశాలాంధ్ర - కంకిపాడు: పేదల పక్షాన నిలబడి, పోరుబాట పట్టిన సీపీఐ నేత విజయ్ కుమార్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. కంకిపాడు మండలం లోని ఈడుపుగల్లులో సీనియర్ నేత కీ.శే మేరుగు విజయ్‌కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు. ఇందులో నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, సీనియర్ నేతలు మిక్కిలినేని రాధాకృష్ణ, పోతురాజు నాగేశ్వరరావు, మర్రి ముత్యాలు, గ్రామ కార్యదర్శి బండి వెంకటరత్నం, ఏఐటీయూసీ నేత పీకా ఇమ్మానియేలు, యలమంచిలి వెంకటేశ్వరరావు, బండి ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.

బాల్యవివాహాలతో దుష్ప్రభావాలు

విశాలాంధ్ర-ఉయ్యూరు: బాల్యవివాహాలవల్ల కలిగే దుష్ప్రభావాలు, బాలికల సంపూర్ణ ఆరోగ్యం, లైంగిక వేధింపుల నివారణపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బోళ్ల పాడు వెల్నెస్ సెంటర్లో శుక్రవారం కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహ వల్ల బాలికల్లో కలిగే దుష్ప్రభావాలు, బాలికల్లో వ్యక్తిగత పరిశుభ్రత, లైంగిక వేధింపులు సమర్ధవంతంగా ఎదుర్కొనే విధానాలను ఏఎన్ఎం రోహిణి సవివరంగా తెలియచేశారు. బాల్య వివాహాల నివారణకు సమాజంలో అందరూ సహరించాలన్నారు. మానవ అక్రమ రవాణా నేరమని, యుక్తవయస్సు విద్యార్థుల్లో ఆత్మరక్షణ, నైపుణ్యం ఉపాధి పెంపొందించే లా అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్త ఇందిరా, జయచిత్ర తదితరులు పాల్గొన్నారు. కాటూరు 1, 2 సచివాలయాల్లో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ అధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలి

సీపీఐ నాగుల్ మీరా డిమాండ్

విశాలాంధ్ర-గంపలగూడెం : ఎన్నికలలో రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీలు ఇచ్చి గద్దెనెక్కాక వారిని పట్టించు కొన్నపాపం లేదని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా శుక్రవారం విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాళ్వ పండించిన రైతులను ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మండలంలోని నెమలి, ఉమ్మడి దేవరపల్లి, కొనిజర్ల, గంపలగూడెం తదితర గ్రామాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అధికారులు బేకాతర్ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన నెమలి గ్రామంలోని కొంబగిరి, ఏలియా, కాశీమల్ల, భూషణం, కుంభగిరి నరసింహారావు, వెంకట్రామయ్యలకు చెందిన ధాన్యం తడిసి పాడైపోతుందని వెంటనే అధికారులు రైతులువద్ద ధాన్యం కొనుగోలు చేయాలని, లేదంటే సీపీఐ ధర్నా నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

నగరంలోని ట్రాఫిక్ సమస్యలను మెరుగుపర్చాలి

– నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలను మెరుగుపర్చాలని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర సబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక వీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు, పట్టణ ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యలు, కిక్కిరిసిన రహదారి ప్రాంతాలు, అవరోధాలపై పరిష్కారం చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యం పెరుగుతున్న నగర రద్దీలో ట్రాఫిక్ సమస్య కీలకమని ప్రతి ఒక్కరూ గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యకు కారణమైన అన్ని సమస్యలను అధిగమించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్(ఏడీసీపీ) ప్రసన్నకుమార్, సీఐలు ఉమా మహేశ్వరరావు, సత్యరమేష్, వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డీసీపీ చంద్రబోస్, ఏసీపీ మోహన్‌బాబు పాల్గొన్నారు.

విద్యాసాగర్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకుందాం

- ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో సేవలందిస్తూ పోరాటపటిమ గల నాయ కుడిగా గుర్తింపు పొందిన ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర అధ్యక్షులుగా అభ్యర్థిత్వానికి ఎన్టీఆర్ జిల్లా పూర్తి మద్దతు తెలుపుతుందని జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానం చేసిం దని ఎన్జీజీవో అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. గాంధీనగర్ లోని ఎన్జీజీఓ హోంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో కార్యవర్గ సమావేశం ఆయన అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత అధ్యక్షులు కేవీ శివారెడ్డి పదవీ కాలం ఈ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో నూతన అధ్యక్షుడని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించగలిగే నాయకత్వానికి విద్యాసాగర్ మంచి ఉదాహరణ అన్నారు. చేపట్టిన ప్రతి పదవికి న్యాయం చేసిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎదుర్కొన్న అనేక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో పూర్వ అధ్యక్షుడిగా ఆయన అనుసరించిన పోరాట విధానాల వల్లనే ఉద్యోగులకు ఎంతోకొంత ఉపశమనం లభించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.రమేష్, కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, జి. రామకృష్ణ, ఎం.రాజుబాబు సిహెచ్ దిలీప్ కుమార్, బి. నాగేంద్రరావు, డి. విశ్వనాథ్, కె. శివలీల, నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, కార్యదర్శి ఎస్‌కె నజీరుద్దీన్ జిల్లాకు చెందిన తాలూకా యూనిట్ కార్యదర్శులు పురుషోత్తం రాజు ప్రకాష్ శ్రీనివాస్ వెంకటేశ్వర రావు సాంబశివరావు రఘుపతి రవి కుమార్ శివారెడ్డి తాలూకా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, డిఇసి మెంబర్లు పాల్గొన్నారు.

బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయాలి

రైతు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు

విశాలాంధ్ర-గన్నవరం : బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బీబీ గూడెంలోని రైతుల నుండి పొగాకు కొనుగోలు చెయ్యని పొగాకు మండిగలకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు, రైతుసంఘం నాయకులు కాట్రగడ్డ రామ చంద్ర జోషి, వ్యవసాయ అధికారిని వై రజని జెడ్పీటీసీ సభ్యులు ఎలిజిబెత్ రాణి పొగాకు మండిగల పరిశీలించారు. పొగాకును కొనుగోలు చెయటానికి ఐటిసి కంపెనీ కొనుగోలుకు అన్నేక కారణాలు చెప్పుతుందని రైతు లక్షకు పైగా ఖర్చు చేసి చేతికొచ్చిన పంటను కొనుగోలు చేయకపోతే ఒక్కొక్క రైతు ఎకరానికి ఐదు నుండి ఆరు లక్షలు నష్టపోతారన్నారు. పొగా కును ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని కోరారు. అధికారులు ఐటీసీ జీపీఐ దక్కన్ లాంటి పొగాకు కంపెనీలతో మాట్లాడి కనీసం రూ.15 వేలకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని పొగాను కొనుగోలు చెయ్యాలి. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, రైతులు గొంది శోభనచలపతిరావు, యలమదల సుబ్బారావు, తమ్మిసేటి రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

తూనికలు కొలతలపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉషోదయ సూపర్ మార్కెట్ వద్ద శుక్రవారం తెనాలి లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ శేష సాయి ఆధ్వర్యంలో టి.షాలెం రాజు డిప్యూటీ కంట్రోలర్ ఆదేశాల మేరకు ఈ నెల 20న ప్రపంచ లీగల్ మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి కిశోర్, ఉషోదయ సూపర్‌మార్కెట్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొని తమ సందేహాలను. నివృత్తి చేసుకున్నారు. వ్యాపారస్తులు తూనికలు కొలతల విషయంలో అక్రమాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకొస్తే తగుచర్యలు తీసుకుంటామని, సమాచారం అందచేసిన వారి చిరునామా గోప్యంగా ఉంచుతామని ఇన్‌స్పెక్టర్ శేషసాయి తెలిపారు.

11న ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్‌హెచ్‌ఓ),హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నెల రెండవ ఆదివారం స్పెషలిస్టులతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా ఈ నెల 11న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ భవనంలో ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్, పావులూరి రమేష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి.సీతారాం ప్రసాద్ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు ఎముకలు, కీళ్లనొప్పులు, మోకాళ్ళ నొప్పులు, సర్వైకల్ స్పాండిలైటిస్, బ్యాక్ కేక్ (నడుం నొప్పి) ఆస్టియో పోరోసిస్, విటమిన్-డి లోప సమస్యలు, మధుమేహ బాధితులలో భుజాల నొప్పులు తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఆరోగ్యాభిలాషులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

బాల్యవివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని 22వ వార్డు ముబారక్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర వికాస కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహా లపై అవగాహన కార్యక్రమం జరిగింది. పొన్నూరు ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్.వెంకటరమణ పాల్గొని విపత్కర పరిస్థితుల్లో 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని బాలికలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యతో పాటు ఆటపాటలు వైద్య సౌకర్యం ఉచితంగా ప్రభుత్వ అందిస్తుందని, అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ డిమాండ్ చేశారు. ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో శుక్రవారం సీఐటీయూ తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ పారిశుద్ధ్య కార్మికులను కలిసి ఈ నెల 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ తాడేపల్లి మండల అధ్యక్షులు చొక్కా మరియదాసు, పాతూరు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు కనపాల ప్రశాంత్, బండ్ల రవికుమార్, ఇసుకపల్లి నాగరాణి, ప్రాతూరు నాగేశ్వరరావు, బండ్ల హనుమంతు, ప్రాతూరు మరియమ్మ, సిద్దెల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత యుద్ధానికి అవసరమైన సాయం అందించాలి

విశాలాంధ్ర-పెదకాకాని : యుద్ధానికి అవసరమైనప్పుడు ప్రభుత్వం కోరిక మేరకు యువత సాయం అందించాలని, తమదైన రంగాలలో రాణించి దేశభక్తిని చాటాలని 10(ఏ) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్‌వీఎస్ సుదర్శన్ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ 10(ఏ) బాలికల బెటాలియన్, గుంటూరు వార్షిక శిక్షణా శిబిరంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు సేనా మెడల్, విశిష్ట సేనా మెడల్ గ్రహీత మేజర్ జనరల్(రిటైర్డ్) ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ఎస్. దశక, లెఫ్టినెంట్ కల్నల్ ఎస్‌వీఎస్ సుదర్శన్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఎన్‌సీసీ క్యాడెట్లకు మిలిటరీ శిక్షణలో భాగంగా డ్రిల్, మ్యాప్ రీడింగ్, వెపన్ ట్రైనింగ్‌పై శిక్షణ అందిస్తున్నామని, విద్యార్థులలో సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలకు అవగాహన కల్పిస్తున్నట్లు సుదర్శన్ తెలిపారు. ముఖ్యఅతిథి రిటైర్డ్ ఆర్మీ అధికార్ మేజర్ జనరల్ డాక్టర్ దశక మాట్లాడుతూ విద్యార్థులు చేసే ప్రతిపనిలోనూ ముందు దేశం గురించి ఆలోచించాలని సూచించారు. బాలికలు పాఠశాల దశలోనే ఎన్‌సీసీలో చేరడం ద్వారా భవిష్యత్ మెరుగుగా ఉంటుందని తెలిపారు. క్రమశిక్షణ, శ్రద్ధతో అనుకున్న ఆశయాలను విద్యార్థులు సాధించవచ్చని తెలిపారు.

రోడ్లు, కాలువల అభివృద్ధికి ప్రత్యేక రూపకల్పన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పశ్చిమ నియోజకవర్గంలోని 18వ డివిజన్‌లోని శ్రీనివాసరావుపేట 4వ లైను నందు నూతన సీసీ డ్రైయిన్లు, 110 ఎంఎం హెచ్‌డీపీఈ త్రాగునీటీ పైప్‌లైన్, సీసీ రోడ్డుకు స్థానిక కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణతో కలిసి ఎమ్మెల్యే గల్లా మాధవి శుక్రవారం శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నగరంలో రోడ్లు, కాలువల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో 18వ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అందరికీ ఆదర్శంగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, జనసైనికులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉమా శంకర్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పాకిస్తాన్ ఉగ్రమూకలను ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని.. చనిపోయిన దేశ ప్రజల, సైనికుల ఆత్మకు శాంతి కలగాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం కొత్తపేటలో ఉన్న శివాలయంలో..జీటీ రోడ్డులో ఉన్న మస్తానయ్య దర్గాలో..గన్‌హేలు చర్చీ నందు డాక్టర్ ఉమా శంకర్ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు, మాజీమంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ, బీజేపీ నాయకులు సురేష్ కుమార్ జైన్, షేక్.రఫీ, మలిశెట్టి పవన్ కుమార్, రామకృష్ణ, పోకల పురుషోత్తం, శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, దేవిశెట్టి బాబురావు, మైలవరపు ప్రవీణ్, శనక్కాయల శివరామ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర-పెదకాకాని : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి డాక్టర్ ఈ త్రిమూర్తి అన్నారు. మండల పరిధిలోని సిబార్ దంత వైద్య కళాశాలలో శుక్రవారం క్రీడా దినోత్సవం కౌన్సిల్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ త్రిమూర్తి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తున్న సిబార్ యాజమాన్యాన్ని అభినందించారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. క్రీడలు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేస్తాయని తెలియజేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ చివరి సంవత్సరం బీడీఎస్ విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ టి.కృష్ణమోహన్, స్టూడెంట్ ఎఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.ప్రణీత్, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : జన గణనతో పాటే సమగ్ర కుల గణన జరిపించటంతో పాటు అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు మేరకు రిజర్వేషన్లు పెంచాలంటే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని తొలగించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు మంగళగిరి పట్టణంలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన జనాభా దామాషా మేరకు ఓబీసీ ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచాల్సి ఉందన్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు విధిస్తున్న 50 శాతం పరిమితి ఆంక్ష బడుగు బలహీన వర్గాల పాలిట శాపంగా మారిందన్నారు. దీనికి తోడుగా అగ్రవర్ణ పేదలకంటూ రాజ్యాంగ విరుద్ధంగా 103వ రాజ్యాంగ సవరణ చేసి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు జరుపుతుందని ఆయన తెలిపారు. అట్టడుగు వర్గాల వారికి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు పెంచి సామాజిక న్యాయం అందించాలని శంకర్రావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మన్యాన్ని మండించిన అగ్నికణం 'అల్లూరి'

విశాలాంధ్ర-తెనాలి : భారతస్వాతంత్రోద్యమంలో భాగంగా తెలుగు గడ్డ మీద సాగిన పోరుకి వేగుచుక్క అల్లూరి సీతారామరాజు అని నాటికి నేటికి ఏనాటికి ఆంధ్రుల గుండెల్లో కొలువైవున్న చరిత్ర పురుషుడు అల్లూరి అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ చెప్పారు. తెనాలి గాంధీనగర్ ఇస్మఫ్ కార్యాలయంలో అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు జిల్లా ఇప్టా నాయకులు నీలాంబ్రం అధ్యక్షత వహించారు. కృష్ణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అల్లూరి ఉద్యమ జీవితానికి కృష్ణాదేవిపేట ముఖ్యమైనదన్నారు. బ్రిటీషు ప్రభుత్వాన్ని గడగడలాడించిన సాహసోపేతుడు అన్నారు. ఆనాడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనులను చైతన్య పరచి గెరిల్లా సాయుధ పోరాటం జరిపిన ధీరుడు అన్నారు. అల్లూరి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత దేశంలో ఉగ్రవాదం, మతోన్మాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నీలాంబ్రం, వీణ, శ్రీదేవిలు సీతారామరాజుపై విప్లవ గేయాలను ఆలపించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

సీపీఐ సానుభూతిపరుడు బత్తుల సాంబయ్య కన్నుమూత

విశాలాంధ్ర-తాడేపల్లి : సీపీఐ సానుభూతిపరుడు బత్తుల సాంబయ్య(50) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, జి.శివలు భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సాంబయ్యకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కంచర్ల కాశయ్య మాట్లాడుతూ సీపీఐ నిర్వహించే అనేక కార్యక్రమాలలో బత్తుల సాంబయ్య పాల్గొనే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మానికొండ భాస్కర్, షేక్ బాషా, చిన్నా రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రేష్టి వర్మపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సోషల్ మీడియా వేదికగా స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సినీ కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రేష్టి వర్మ వ్యాఖ్యలకు నిరసనగా గుంటూరు హిందూ కళాశాల కూడలి వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. శ్రేష్టి దిష్టి బొమ్మ దగ్ధం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకుని కరీంను నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తొలుత కరీం మాట్లాడుతూ తెలుగు ఫిలిం ఛాంబర్ అసోసియేషన్, తెలుగు డాన్స్ అసోసియేషన్‌లు స్పందించి శ్రేష్టి వర్మ కొరియోగ్రాఫర్ కార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు చిలక విజయ్ కుమార్‌లు కరీంను ఫోన్‌లో పరామర్శించారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ అప్లికేషన్స్‌లో పరిశోధనలపై జాతీయ సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం బీసీఏ, ఎంసీఏ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బహుళ శాఖా పరిశోధనలపై జాతీయ స్థాయి సదస్సును సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె..సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.సురేష్ వర్మ, అతిథిగా ఎన్ఐటీ, వరంగల్ ఆచార్యులు ఈ.సురేష్ బాబులు విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీలు అన్ని రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురానున్నాయని వాటిని అందుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క విద్యార్థికి ఉందని తెలిపారు. ఎవరైనా అప్డేట్ కాకపోతే అవుట్ డేట్ అయిపోవాల్సిందేనని అన్నారు. ఇటువంటి సదస్సులు విద్యార్థులు, పరిశోధకులు విషయాలపై సమగ్ర పట్టు సాధించడానికి ఉపయోగపడతాయన్నారు. వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ ఛాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంసీఏ విభాగ అధిపతి కిరణ్, బీసీఏ విభాగ అధిపతి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నమ్మకు శ్రీనివాసరెడ్డి నివాళి

విశాలాంధ్ర-నరసరావుపేట: రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామానికి చెందిన గట్ల చిన్నమ్మ (55) పిడుగుపాటుతో మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత

విశాలాంధ్ర-బొల్లాపల్లి: రక్తహీనత సమస్యలు రాకుండా ఉండేందుకు కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ పద్మజారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కనుమల చెరువు అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజారాణి పాల్గొని మాట్లాడుతూ కిశోర బాలికలు వ్యక్తిగత శుభ్రత పాటించి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమం మే 2 నుంచి జూన్ 10వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత అని, బాలికలు చిన్ననాటి నుంచే దృఢంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్యవివాహాలను అరికట్టుట మానవ అక్రమ రవాణా ఆత్మరక్షణ నైపుణ్యం ఉపాధి లింగ వివక్షత గురించి అవగాహనపరిచారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్త నారు నాగమల్లేశ్వరి, ఆశా వర్కర్ నిర్మల, గర్భిణీలు, బాలింతలు, బాలికలు అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణం..

విశాలాంధ్ర - దాచేపల్లి : హైదరాబాద్ కు చెందిన ఓ దాత సహకారంతో శంకరాపురం రోడ్డులో ఖుబా మసీదు నిర్మితమవుతోంది. దీని కోసం 20 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశారు. అందులో దాదాపు రూ 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-పెదకూరపాడు: వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎస్ సత్యనారాయణను ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం గంగాధర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన జీవో నెంబర్ 26 నీ వెంటనే అమలు చేయాలని కోరారు. బి.సి. వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు పోలీసు బ్యాండు, పోలీసు బార్బర్, ప్రభుత్వ వైద్యశాలల నందు ఉద్యోగాలకు నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని జి.ఓ.ను ఇచ్చియున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా దేవాలయ ట్రస్ట్ బోర్డులో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం వారిని ట్రస్ట్ బోర్డ్ మెంబర్స్ గా వేయటం గాని దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25000 జీతం అమలయ్యే విధంగా చూడటం గాని నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించినటువంటి అనేకమైన సంక్షేమ అభివృద్ధి ఫలాలను వినియోగించుకొని వారి యొక్క జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సత్యనారాయణ తెలిపారు.

కేజీబీవీల ఏర్పాటులో రాష్ట్రానికే మోడల్‌గా పల్నాడు

వసతి భవనాల శంకుస్థాపనలో లావు, జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ) ఏర్పాటులో రాష్ట్రంలోనే పల్నాడు జిల్లా ఆదర్శంగా నిలుస్తోందని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. పల్నాడులో 24 వరకు కేజీబీవీలు ఉండటం ఒక రికార్డు అన్నారు. గతంలో పదో తరగతి వరకు ఉండే ఈ విద్యా సంస్థల్లో ఇంటర్ కూడా వచ్చిన తర్వాత ఆదరణ మరింత పెరిగిందని, జిల్లా ప్రజలు ఈ విద్యా సంస్థలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వినుకొండ, బొల్లాపల్లిలో నూతనంగా నిర్మించనున్న కస్తూర్బా గాంధీ బాలికల వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. వినుకొండ ఎన్నెస్పీ స్థలంతో పాటు బొల్లాపల్లిలో రూ. 2.50 కోట్ల చొప్పున వసతిగృహాలను నిర్మిస్తున్నారు. అందుకు సంబంధించిన శిలాఫలకాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లావు మాట్లాడుతూ ఆడపిల్లలు అంటే 18 ఏళ్లు వచ్చేసరికి పెళ్లి చేసి పంపిద్దామనే ఆలోచనా ధోరణి మారాల్సిన అవసరం ఉందన్నారు. వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామని, అందరూ బాలికలను చదివించాలన్నారు. ఇంటర్‌లో 70 శాతానికిపైగా మార్కులు వచ్చిన ఎస్టీ బాలికలకు విజ్ఞాన్ విద్యా సంస్థల్లో ఉచితంగా ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వరికపూడిశెల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామన్నారు. అనంతరం జీవీ మాట్లాడుతూ బొల్లాపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల నిర్మాణానికి రూ. 2.50 కోట్ల ఇచ్చిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. వైసీపీ పాలనలో విద్యతో పాటు పిల్లల భవిష్యత్తును కూడా గాలి కొదిలేశారని, ఐదేళ్ల పాలనలో విద్యార్థులు, విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆక్షేపించారు. మంత్రి లోకేష్ విద్యా సంస్థలను ఆధునిక విద్యాలయాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిడి సిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జు నరావు, కూటమి నాయకులు యార్లగడ్డ లెనిన్ కుమార్, పెమ్మసాని నాగేశ్వరావు, కౌన్సిలర్ షకీలా, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కారంపూడి : భారత కమ్యూనిస్టు పార్టీ కారం పూడి పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి షేక్ సైదా శుక్రవారం తెలిపారు. పట్టణ కార్యదర్శిగా సూరే హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా జింకల వెంకట కోటేశ్వరరావు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ పట్టణ మహాసభ కారంపూడిలోని ఆదినారాయణ గారి స్తూపం వద్ద జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, పార్టీ రెంట చింతల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు పాల్గొని ప్రసంగించారు. నూతనంగా ఎన్నికైన సూరె హనుమంత రావు, జింకల వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ సీపీఐ తరపున కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగేశ్వరరావు, కే నాగమణి, శశిదేవి, గాలం శ్రీనివాసరావు, జింకల వెంకట రమణ, సైదాబీ, సుభాని పాల్గొన్నారు,

ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ సహజ పద్ధతుల్లో విభిన్న పంటల్ని రైతులు సాగు చేసేలా ప్రోత్సహిస్తూ స్వర్ణాంధ్ర లక్ష్యంలో భాగంగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం అవలంబించేలా కృషి చేస్తూ ప్రకృతి వ్యవసాయ వ్యాప్తి విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తోందని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం రెంటచింతలలో ఏపీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పీఎండీఎస్ రైతు క్షేత్రంలో విత్తనం వెదజల్లే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ముందుగా పకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని పరిశీలించి ప్రకృతి సేద్యం ప్రోత్సహిస్తూ మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణకు గ్రామస్థాయిలో మద్దతు వ్యవస్థలను నెలకొల్పటం ద్వారా ప్రతి రైతు ప్రకృతి సాగు అనుసరించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసి రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసిందన్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2016 లో ప్రకృతి వ్యవసాయం విస్తరణకు దృష్టి సారించి సహజ పద్ధతుల్లో సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తే, గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని అటకెక్కించి కనీసం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని తాజాగా గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్ద పీట వేసిందన్నారు. స్థానిక వ్యవసాయ క్షేత్రంలో ఆయన విత్తనాలు వెదజల్లి మాట్లాడుతూ పీఎండీఎస్ విత్తనాల వేసుకోవడం వలన భూసారం పెరిగి, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అర్హులైన 28 రైతులకు తైవాన్స్ ప్రేయర్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మేరీ కనకం, వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ జగదీశ్ రెడ్డి, ఏవో బ్రహ్మారెడ్డి తెదేపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని మాక్స్ విజన్ డాక్టర్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి నరసరావుపేట వారి సౌజన్యంతో కోనెక్ డయాగ్నోసిస్ వారి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ ఆరోగ్య పరీక్షా కేంద్రంను వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎం. మహతి ప్రారంభించారు. ఈ కంటి వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి, రాయితీపై కళ్లజోళ్లు, మెడిసిన్స్ ఇచ్చారని, ఉచిత డయాబెటిక్ ఆరోగ్య పరీక్షా కేంద్రంలో రక్త పరీక్షలు ఉచితంగా చేశారని తెలిపారు. న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బంది, పోలీసులు, కక్షిదారులు అందరికి కంటి పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారని న్యాయవాద సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ నీలం శేఖర్ బాబు, ట్రెజరర్ వరగాని శివశంకర బాబు, జి వెంకటేశ్వర్లు, కే చెన్నకేశవరెడ్డి, కె ఎస్ ఎన్ వి నాయుడు, ఎన్ రమణారావు,వి అమర్ బాబు, డి నాగరాజు, ఎం మల్లికార్జున్ రెడ్డి, ఎన్ రామాంజనేయరెడ్డి, తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పశుపోషకుల సంక్షేమానికి అనేక పథకాలు

విశాలాంధ్ర-బొల్లాపల్లి: కూటమి ప్రభుత్వం పశు పోషకుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ చేయూత నిస్తున్నట్లు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండల కేంద్రమైన బొల్లాపల్లిలో శుక్రవారం పాడి రైతులకు 50 శాతం సబ్సిడీతో పశువుల దాణాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాణాలో 25 శాతం మాంసకృత్తులు ఉంటాయని, వేసవిలో వీటి ద్వారా పాల దిగుబడి, వెన్న శాతం తగ్గకుండా ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే కాంతారావు సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల వీపూరు వైద్యాధికారి డాక్టర్ పి శ్రీనివాసమూర్తి మండల ప్రజా ప్రతినిధులు మండల పశు వైద్యాధికారులు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-పొన్నూరు : వడ్డిముక్కల గ్రామానికి చెందిన కౌలు రైతు తన్నీరు శ్రీనివాసరావు నిడుబ్రోలుకు చెందిన నన్నపనేని వీరయ్య చౌదరి దగ్గర వ్యవసాయ ఖర్చులు నిమిత్తం కొంత నగదు వడ్డీకి తీసుకున్నారు. సగంపైన నగదును చెల్లించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం డబ్బులు ఇవ్వాలని నన్నపనేని వీరయ్య చౌదరి తన అనుచరులు కిట్టయ్య, కర్ర పిచ్చయ్య, కృష్ణారెడ్డిని పంపి దాడి చేసి తన ట్రాక్టర్‌ను బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావు పొన్నూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పొన్నూరు రూరల్ పోలీసులు ఫిర్యాదును సేకరించి చర్యలు తీసుకోకపోవడంతో గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన రూరల్ పోలీసులు కాలం గడుపుతూ ఇప్పటికి రెండు నెలలు అయినా చర్యలు తీసుకోకపోవడంతో మనస్తాపానికి చెంది శ్రీనివాసరావు శుక్రవారం పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గడ్డి మందు తాగిన శ్రీనివాసరావును హుటాహుటిన 108లో నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలిస్తున్నట్లు వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్ మీడియాకు తెలిపారు.

స్వర్ణకార సంఘ నాయకుడు మృతి

విశాలాంధ్ర - దాచేపల్లి : మండల స్వర్ణకార సంఘం మాజీ కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకుడు కీసరి సత్యనారాయణ (చిన్న కొండలు) గురువారం మృతి చెందారు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని సంఘీయులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు.

అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకలతో కూడిన ఆహారం పంపిణీ చేశారు. మండల కేంద్రమైన పెద్దకూరపాడు 75 తాళ్లూరు ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో శుక్రవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు వందలమందికి పోషకాలతో కూడిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. డాక్టర్ వెలుగొండ రెడ్డి డాక్టర్ చైతన్య, డాక్టర్ సుజాత వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ సేవలు మరువు లేనివన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు మొగులూరు కృష్ణారావు, కొండవీటి ప్రసాదు, కుంచనపల్లి కిరణ్ కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. 3

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర- అమరావతి: సేవా కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించటం అభినందనీయమని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో 50 మంది గర్భిణీ స్త్రీలు స్కానింగ్, వివిధ పరీక్షల నిమిత్తం 9వ తేదీ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు శుక్రవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీ స్త్రీలు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన జన చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులను అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు,మండల టిడిపి అధ్యక్షులు మల్లాది విష్ణు, కొండవీటి పాపారావు,మండల టిడిపి నేతలు షేక్ జానీ,తెలుగు రైతు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,గంజిమాల విజయ్ బాబు,షేక్ మస్తాన్ షరీఫ్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

ఆహార నియమావళిపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి శుక్రవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మీకోసం మేము' డాక్టర్ పేషంట్ ఇంటరాక్షన్ కార్యక్రమంలో భాగంగా జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి రోగుల సహాయకులకు వేసవి కాలంలో ఆహార నియమావళి అనే అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం సందర్భంగా పేద రోగుల కుటుంబాలకు 25 కేజీల బియ్యాన్ను నర్సింగ్ సిబ్బంది పంపిణీ చేశారు. వీటితో పాటు ఆసుపత్రిలో పాటించాల్సిన సాధారణ నియమావళి, సిబ్బందితో అనుసరించాల్సిన విధి విధానాలు గురించి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు.

పేరు మార్పు

నేను, వెలగలేటి స్వాతి, భర్త: వెలగలేటి రఘువీర్, హిందు, ఆడ, వయస్సు: 35సం॥లు, నివాసం: డోర్ నెం.77-12-628, నేరేళ్ళవారి వీధి, గుంటూరు-522003, గుంటూరు జిల్లా, ఎ.పి. తెలియజేయునది ఏమనగా నేను నా మైనర్ కుమార్తె పేరును వెలగలేటి శ్రీ లక్ష్మీ నుండి వెలగలేటి అక్షిత అని మార్చబడినది. ఆమె యొక్క సరైన పేరు వెలగలేటి అక్షిత. కావున ఇకపై అన్ని ఆచరణాత్మక అవసరముల కొరకు ఆమె పేరును వెలగలేటి అక్షిత అని వాడుకలో ఉంటుంది.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గుంటూరుజిల్లా, పెదకాకాని (మం), తక్కెళ్ళపాడు గ్రామ కాపురస్తుడు కట్టా వెంకటేశ్వర్లుగారి కుమారుడు శ్రీనివాసరావు గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తండ్రిగారైన కట్టా వెంకటేశ్వరరావు ది.28-04-1969న విక్రయ దస్తావేజు నెం.2024/1975గా యస్.ఆర్.ఓ. గుంటూరు ద్వారా గుంటూరు సబ్.డి॥, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం.68సి యు.2-98శెంట్లలో యు.0-05 శెంట్ల భూమి కొనుగోలుచేసి సర్వ హక్కులతో అనుభవించుచున్నారు.అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ దస్తావేజును నాక్లయింటు ది.07-05-2025న పెదకాకాని రిజిస్ట్రారు ఆఫీసు వద్దకు పని నిమిత్తం వెళ్ళుచూ జిరాక్స్‌కోసం పెదకాకాని బస్ స్టాండు సెంటర్ వద్ద చూసుకొనగా కనిపించలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని తెచ్చి ఇవ్వగలరు. అట్లు గాక ఎవరైనా నా క్లయింటు తండ్రిగారి పేరుతో గల పై తెలిపిన విక్రయ ద.నెం.2024/1975 ఎవరైనా దుర్వినియోగ పరచినయెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

వలివేటి నాగేశ్వరరావు, న్యాయవాది,
నగరంపాలెం,గుంటూరు. సెల్ : 9032061847

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ భవన్లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి శివకుమారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాలు, రైతు సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఐటీయూ నాయకులు శివకుమారి మాట్లాడుతూ ఈనెల 20న దేశ వ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెను ఉభయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఐక్య కార్యాచరణని రూపొందించుకొని జయప్రదం చేయాలని, ఈ లోగా విస్తృతంగా సార్వత్రిక సమ్మెను వివరిస్తూ కరపత్రాలు మైక్ ప్రచారం నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు బ్యాంకులు ఎల్ఐసి మున్సిపాలిటీ ఆర్టీసీ తదితర పబ్లిక్ సెక్టార్ కార్మికులందరూ కూడా సమ్మెలో పాల్గొనే విధంగా ఆయా సంఘ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఉభయ కార్మిక సంఘాల సమావేశాలు నిర్వహిస్తున్నామని ఈనెల 17వ తేదీన సమ్మెను విజయవంతం చేయమని మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా మైక్ ప్రచారం కరపత్రాల ప్రచారం రెండు రోజులు పాటు 10 నుండి 12వ తేదీ వరకు నిర్వహించాలని తీర్మానించామన్నారు. ఆయా నియోజకవర్గాలలో ప్రభుత్వ రంగ ప్రైవేట్ రంగంలో ఉన్నటువంటి కార్మికులు ఐక్యంగా పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నారని ప్రభుత్వ విధానాలను నిలువరించాలని కార్మికులపై తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం కార్మికులపైనే కాకుండా రైతులపై వ్యవసాయ రంగంపై కూడా రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కార్యక్రమాన్ని ఉధృతం చేస్తున్నారని దీనిని గమనించిన కార్మికులు రైతు సంఘాలు ఏకమై కేంద్రానికి వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలు రూపొందిస్తున్నారని దానిలో భాగమే ఈనెల 20న జరగనున్న సార్వత్రిక సమ్మె అన్నారు. ఈ సమ్మెను గ్రామీణ ప్రాంతాల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో కూడా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తారని వారు అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్.ప్రసన్నకుమార్, సీలారు సత్యనారాయణ రాజు, శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, యాకోబు, జమ్ములమడి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ నాయకులు గోపికృష్ణ, సురేష్, హెల్త్ డిపార్ట్మెంట్ సురేష్, సాగర్, విజయలక్ష్మి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి ఉచిత యోగ శిక్షణ

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : శ్రీ వెంకటేశ్వర యోగ సేవ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుంచి 46వ ఉచిత యోగా శిక్షణ శిబిరం ప్రారంభమవుతున్నట్లు భోదక యోగాచార్యులు అరవపల్లి పూర్ణరమేష్(జయంతి యోగి) తెలిపారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ప్రతిరోజు ఉ. 5.30 గం.ల నుంచి 7.00 గంటల వరకు ఈ ఉచిత యోగా శిక్షణ శిబిరం జరుగుతుందన్నారు. 8 ఏళ్ళ చిన్నారుల నుంచి 80 ఏళ్ళ వృద్ధుల వరకు కుల, మత రహితంగా స్త్రీ పురుషులు యోగ శిక్షణకు రావచ్చన్నారు. శిబిరంలో శరీరం సమస్థితికి రావడానికి 42 ఆసనాలు, ప్రాణస్థితికి ప్రాణాయామం, మానసిక ప్రశాంతతకు ధ్యానం, ఆహార నియమాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున పిడుగురాళ్ల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని శాఖ యోగాచార్యులు పూర్ణరమేష్, వెంకటరమణా రావు (నీలమేఘ శ్యామల యోగి)లు పిలుపు నిచ్చారు.

CHANGE OF NAME

I, **SADIYA SHAIK** (Old Name), W/o. **Shaik Moulali**, Resident of Door No: 92-12-872, Rami Reddy Nagar, 4th Line, Nallapadu Road, Chaitanya Nagar, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my name as **SHAIK SADIA BEGUM** (New Name) W/o. **Shaik Moulali**. Hereafter my name is known as **SHAIK SADIA BEGUM** (New Name) W/o. **Shaik Moulali**.

CHANGE OF NAME

I, **RAMANADHAM VEERA BADRA RAO** (Old Name), S/o. **Veeranjaneyulu**, Resident of Door No:5-468A/5, Weavers Colony Road, Opp: Bachpan School, Balaji Nagar, Mangalagiri, Guntur District - 522503, Andhra Pradesh. I have changed my name as **RAMANADHAM VEERABHADRA RAO** (New Name) S/o. **Veeranjaneyulu**. Hereafter my name is known as **RAMANADHAM VEERABHADRA RAO** (New Name) S/o. **Veeranjaneyulu**.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ROC.No : 270/Works/2022/E1 **Date : 9-5-2025**

E-Procurement Notice

1. Number of Works	:	1
2. Estimate Contract Value	:	Rs. 40,27,087/-
3. Name of Work : Construction of Class rooms in RVSCVS high school in Chilakaluripet Municipality under MPLAD.		
4. Bid Document Download Starting Date	:	10.05.2025 11.00 AM
5. Bid Document Download Ending Date	:	16.05.2025 4.00 PM
6. Bid Submission Closing time	:	16.05.2025 5.00 PM
7. Name and Address of the Office	:	Sri.P. Srihari babu, Commissioner, Chilakaluripet Municipality, Chilakaluripet.

Ph : 08647- 253994. 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- P. Srihari Babu, Commissioner
Chilakaluripet Municipality

మాచర్ల మున్సిపల్ ఇన్చార్జ్ చైర్మన్‌గా షేక్ మదార్ సాహెబ్

విశాలాంధ్ర-మాచర్ల : మాచర్ల మున్సిపల్ ఇన్ చార్జ్ చైర్మన్‌గా పట్టణంలోని 27వ వార్డుకు చెందిన కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫీషియ సభ్యులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో మధార్ సాహెబ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. షేక్ మధార్ సాహెబ్ నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ముక్కు సూటిగా మాట్లాడటం అతని నైజం అన్నారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను చిన్న చూపు చూసిందన్నారు. మైనార్టీలకు ఇచ్చిన మాటను కట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. మధార్ సాహెబ్ మాట్లాడుతూ మాటకు కట్టుబడి నిలబడటం జూలకంటి వంశానికే సాధ్యమని, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉషోదయం సోలార్, అగ్రి నూతన సోలార్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక లాయర్ స్ట్రీట్‌లో ఉషోదయం సోలార్, అగ్రి నూతన సోలార్, అగ్రి కార్యాలయం ప్రారంభోత్సవంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అతిథులు, సోలార్ మరియు వ్యవసాయ రంగాలలో ఉషోదయం సోలార్, అగ్రి అందించే సేవలను ప్రశంసించారు. ఎంపీ లావు మాట్లాడుతూ సోలార్ శక్తి వినియోగం మరియు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ప్రాముఖ్యతను వివరించారు. చీఫ్ విప్ జీవి కూడా ఈ నూతన ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, పి.బాలాజీ, కూటమి నాయకులు యార్లగడ్డ లెనిన్ కుమార్, కె.నాగశ్రీను, పి.వి.సురేష్ బాబు,పి. అయూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్ర మైన పెద్దకూరపాడులో75 తాళ్లూరు అంగన్వాడి కేంద్రంలో కిషోరీ వికాసం మూడో సెషన్ మూడో సెషన్ లో భాగంగా బాల్యవివాహాలు వల్ల నష్టాలు బాల్యవివాహాలను కలిగే అనర్థాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. 75 తాళ్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ ఎస్కే మున్ని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాల్యవివాహాల యొక్క అనర్థాలు, మెహందీ ద్వారా కిషోర్ బాలికల చేతులపై స్లోగన్స్ రాసి ఇంటింటికి బాల్యవివాహాలు చేయవద్దని వినూత్న పద్ధతిలో ప్రచారం చేశారు.

ఈ కార్యక్రమంలో జీ రమాదేవి, చెన్నారెడ్డి శివమ్మ మహిళా కానిస్టేబుల్ శిల్ప మాట్లాడుతూ కిషోర్ బాలికలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా చట్టానికి వ్యతిరేకంగా వివాహాలు చేసుకున్నట్లయితే వారిపై కేసులు బనాయించి జైలుకు పంపిస్తామన్నారు , జి ఎం ఎస్ కే సాయి తిరుమల, శ్రీలక్ష్మి, విమల, స్రవంతి, ఏఎన్ఎం వరమ్మ , కార్యకర్త స్వప్న, వివో ఏ కల్పన, అంగన్వాడి కార్యకర్తలు సామ్రాజ్యం, బి.వి సామ్రాజ్యం అరుణకుమారి, కుమారి, వెంకటలక్ష్మి, స్రవంతి, కరీమును, గౌసియా, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఫాసిజంపై ఎర్రజెండా విజయానికి 80 ఏళ్లు

విశాలాంధ్ర-తెనాలి : సోవియట్ విజ యం మానవ చరిత్రలో ఒక గొప్ప విజయం మాత్రమే కాదు ఇది ప్రజల త్యాగానికి గౌరవం, మహిళల ధైర్యా నికి నిలువెత్తు నివాళి అని ఇస్కఫ్, గుంటూరు జిల్లా నాయకురాలు శ్రీదేవి చెప్పారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయ సమావేశ హాలులో ఇస్కఫ్, గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఎర్రజెండా విజ యానికి 80 ఏళ్ళు విజయోత్సవ సభ లో ఆమె మాట్లాడారు. సభకు గాయకురాలు అనూ రాధ అధ్యక్షత వహించారు. శ్రీదేవి తన ప్రసంగంలో మహా కవి శ్రీశ్రీ అన్నట్లు గర్జించు రష్యా.. గాండ్రించు రష్యా.. పర్జన్య శంఖం పలికించు రష్యా.. సాహిత్యాన్ని నేటి యువతరం ఆచరణలో పెట్టాలని ఆమె సూచించారు. ఒకప్పటి రష్యా గర్జన కారణంగా పాప పంకం నుండి పద్మాలు పుట్టాయి ఫలితంగా కార్మిక శక్తి పరిఢవిల్లిందన్నారు. సోష లిస్ట్ విప్లవం తర్వాత నిలదొక్కుకుంటున్న సోవియట్ యూనియన్ మీద ఫాసిజం దాడితో మళ్లీ కుదేలయ్యిందన్నారు. ఫాసిజాన్ని తరిమి కొట్టిందన్నారు. మానవ విలువలకు సోవియట్ విజయం ఒక గొప్ప మలుపు అన్నారు. ఈ రోజు మనం ఫాసిజానికి వ్యతి రేకంగా గెలిచిన రోజు కాదు మానవ త్వాన్ని నిలబెట్టిన రోజన్నారు. పల్నాడు జిల్లా ఇస్కఫ్ ప్రధాన కార్య దర్శి వల్లెం లక్ష్మీచెన్నకేశవరావు మాట్లాడుతూ నేడు శాశ్వత శాంతి కోసం నిరంతర పోరాటం, యుద్ధ వ్యతిరేకత ప్రజల్లో ఉండేలా చూడడం ఎంతో అవసరమని చెప్పారు. రక్త పుటే రుల్లో నడిచి ఫాసిజాన్ని పాతిపెట్టిన ఎర్రసేన పాదాలకు వేనవేల దండాల న్నారు. ఇస్కఫ్ అధ్యక్ష వర్గీయులు బొల్లిముంత కృష్ణ, శ్రీనివా సరావు, బెజ్జంకి నాగమణి, మౌనిక పాల్గొన్నారు. అధ్య క్షత వహించిన అనూరాధ ఇస్కఫ్‌లో అందరూ సభ్యు లుగా చేరి స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నియోజకవర్గ ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం టీడీపీ కార్యాలయంలో సమస్యలు తెలుసుకొనుటకు ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని, పెద్ద ఎత్తున వినతి పత్రాలు వస్తున్నాయని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారుల ద్వారా పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో పోలీసుల విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జిల తనిఖీలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికల గుర్తింపు నిర్వహించారు. స్వయంగా ఎస్పీ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొని పట్టణంలో రైల్వే స్టేషన్, బస్టాండ్లను తని ఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రతను మెరుగుపరిచేలా, నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు ఈ డ్రైవ్ నిర్వహించామన్నారు.

పత్రికా స్వేచ్ఛకు భంగం: హుస్సేన్

విశాలాంధ్ర-గురజాల: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో పత్రికా స్వేచ్ఛ ఒకటి. అయితే ఆ పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ విమర్శించారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసంలో అక్రమంగా పోలీసులు చొరబడి సోదాలు చేయడాన్ని నిరసిస్తూ గురజాల రెవెన్యూ డివిజన్ లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు శుక్రవారం గురజాలలో నిరసన చేపట్టారు. స్థానిక అమ్మవారి దేవాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న సిపిఐ నాయకుడు హుస్సేన్ హుస్సేన్ మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛను కాపాడుకోకపోతే సమస్యలు కనుమరుగు అవుతాయని అన్నారు. అదే విధంగా ప్రభుత్వంలోని పెద్దలు పట్టణాల్లో, గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్మూలనకు కృషి చేస్తుంటే వాస్తవానికి వస్తే మాత్రం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు అని, అంతే కాకుండా ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని వారికి అందకుండా బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న సంఘటనలను విలేకరులు వెలుగులోకి తీసుకొని వస్తుంటే వారిపై దాడులు చేసి వారిని వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని హుస్సేన్ ప్రశ్నించారు. విలేకరుల స్వేచ్ఛను హరిస్తే రానున్న రోజుల్లో వాస్తవాలు ప్రజలకు చేరువవ్వడం మరింత కష్టం అవుతుంది అని ఆయన తెలిపారు. అనంతరం ఆర్డిఓ వీ.మురళీకృష్ణకు రిపోర్టర్లు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గురజాల రెవిన్యూ డివిజన్ దినపత్రిక రిపోర్టర్లు, స్థానిక రిపోర్టర్లు జంపుల శ్రీనివాసరావు, షైక్ సైదా, కేతిరెడ్డి బాలకృష్ణ రెడ్డి, ఆచంట కృష్ణ, యేచూరి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రైతు, కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పిఎల్ రావు భవన్‌లో రైతు, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రైతు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంపై జీవనం కొనసాగిస్తూ, ఆహార పంటలు ఉత్పత్తి చేస్తున్న రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి రకరకాల చట్టాలు తీసుకొచ్చిందన్నారు. దీని వలన రైతులు పండించిన పంటలకు మద్దతు, గిట్టుబాటు ధర లేక దివాలా పరిస్థితిలో ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. మద్దతు ధరలు చట్టం చేస్తేనే దీనికి పరిష్కారం అన్నారు. పట్టణ ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తున్న కార్మికులకు అన్యాయం చేసే విధంగా వారి హక్కులను కాలరాసే విధంగా బానిసలను చేసే విధంగా దీర్ఘకాలంగా పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి ఉన్న చట్టాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. ఈ పరిస్థితులను అధిగమించుటకు శ్రమ చేసే కార్మిక, కర్షకులు కష్టనష్టాల నుంచి బయటపడటానికి ఉద్యమాలే శరణ్యం అన్నారు. ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను రైతు , కౌలు రైతు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, అన్ని రంగాల ప్రభుత్వ రంగ సంస్థలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు జిల్లా నాయకులు కంచుమాటి అజయ్, పచ్చల శివాజీ, పాశం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేడా హనుమంతురావు, ఎ.అరుణ్ కుమార్, ఈమని అప్పారావు, మన్నవ హరిప్రసాద్, నాయకులు దండా లక్ష్మీ నారాయణ, బి.లక్ష్మణరావు, యన్.వేణుగోపాల్ రావు, నాగమల్లేశ్వరరావు, బొట్ల రామకృష్ణ, కంజుల విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తారా: ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తారా... పత్రికా స్వేచ్ఛకు విఘాతం కల్పించే ఎలాంటి చర్యలను సహించేది లేదంటూ ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పత్రిక ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డి నివాసంలోకి పోలీసులు దౌర్జన్యంగా చొరబడి సోదాలు చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే అనుబంధ చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇప్పటివరకు ఒక పత్రికా ఎడిటర్ స్థాయి వ్యక్తి ఇంట్లో పోలీసులు అనుమతులు లేకుండా, ఎలాంటి వారంట్ లేకుండా సోదాలు నిర్వహించిన సంఘటన జరగలేదన్నారు. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను హరించటంతో పాటు,పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు తప్పు చేస్తే అవి ఎత్తిచూపే బాధ్యత మీడియాపై ఉందన్నారు. పెద్ద సంఖ్యలో పోలీసులు విజయవాడలోని సాక్షి ఎడిటర్ ఇంట్లోకి జొరబడి సోదాలు నిర్వహించిన తీరు ఏమాత్రం క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యాలు వేరని, జర్నలిస్టులు వేరని, యాజమాన్యాలపై ఉన్న కక్ష జర్నలిస్టులపై చూపడం సరి కాదని విమర్శించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ఏసీహెచ్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ పుల్లగూర భక్తవత్సలరావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు షేక్ జిలాని, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు షేక్ అల్లాబక్షు, చిలకలూరిపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అన్నలదాసు శేషగిరి, షేక్ అబ్దుల్ సత్తార్, కాట్రు శ్రీనివాసరావు, షేక్ హసన్‌వలి, ఆలపాటి ఆంజనేయులు, దార్ల బుజ్జిబాబు, కె కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదం కోరుతూ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను ఉద్యోగులు, కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ప్రకాష్ నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు కంచర్ల కాశయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు దర్శనపు సామేలు, వైఎస్సార్‌టీయూ నాయకులు ఆర్.శ్రీనివాసరాజు, ఐఎఫ్‌టీయూ నాయకులు కె.ఆదినారాయణ, ఏఐఎఫ్‌టీయూ నాయకులు చెన్నయ్య తదితరులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశత్వంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. 20వ తేదీ జరిగే సమ్మెలో ఆటో, భవన నిర్మాణం, ఆశ, మున్సిపల్, ఏసీసీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికవర్గం పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, టి.వెంకటయ్య, కె.స్టీవెన్, బి.సూరి, బి.అంకయ్య, భాష, సతీష్, సంతోషం, కొండయ్య, సుజాత, కె.బాబురావు, ఈ.నరసింహారావు, కామాక్షి, నవనీతం, కమల, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అన్న క్యాంటీన్లలో ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లపై అవగాహన కల్పించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ శుక్రవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడారు. అన్న క్యాంటీన్లలో అందించే ఆహారంపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా క్యూఆర్ కోడ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సదరు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజలు ఇస్తున్న అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సదరు అభిప్రాయాల మేరకే ఇప్పటికే ఆహార సమయంలో మార్పులు కూడా చేయడం జరిగిందని తెలిపారు. అక్షయ పాత్ర సిబ్బంది తప్పనిసరిగా క్యూఆర్ కోడ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

సమ్మె నోటీసులు అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళగిరి పట్టణంలోని వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు అదేవిధంగా పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలు, సినిమా హాళ్ళు, బ్యాంకులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ వివిధ కార్మిక సంఘాల నాయకులు సమ్మె నోటీసులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, సీఐటీయూ నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, వై.కమలాకర్, బాలాజీ, ఐఎఫ్‌టీయూ(న్యూ) నాయకులు కొరపాటి కోటేశ్వరరావు, వైఎస్సార్‌టీయూసీ నాయకులు రత్నాకరం శ్రీనివాసరాజు, దేవిరెడ్డి అమరేశ్వరరావు, నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-తాడి కొండ : పొన్నెకల్లు – దామరపల్లి గ్రామాల మధ్య నూతనంగా నిర్మించ తలపెట్టిన కల్వర్టుకు స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. కల్వర్టు నిర్మాణానికి రూ.1.50 కోట్లు కేటాయించారు. పనులు ప్రారంభం అయ్యాయి. అనంతరం గ్రామంలోని పశువైద్యశాల వద్ద రైతులకు సబ్సిడీపై దాణా కట్టలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు టి.ప్రసన్న, గుంటుపల్లి మధుసూదన్ రావు, నెల్లూరు కాంతారావు, పశువైద్యాధికారి ఏరువ రాయపరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక శ్రీనివాసరావుపేట లో సీసీ రోడ్లు, డ్రైన్లు, పైపులైన్ పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం డివిజన్‌లో పర్యటించి ప్రజలను అడిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వన్ టైమ్ సెటిల్మెంట్ పేరుతో తమతో డబ్బులు కట్టించుకొని మోసం చేసిందని పలువురు మహిళలు ఎమ్మెల్యేకి తెలిపారు. అదేవిధంగా రామనామ క్షేత్రం ఎదురు గతంలో వాకింగ్ ట్రాక్, పార్క్ ఉండేవని, కొంతమంది దానిని ఆక్రమించేసి, కార్ల పార్కింగ్ లాగా ఉపయోగించుకుంటున్నారని స్థానికులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. వడ్డెగూడెంలో అనేక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపామని త్వరలోనే వీటికి అనుమతులు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో వేసవి దృష్ట్యా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల రమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - దాచేపల్లి : నడికుడి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 11న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇరికేపల్లి ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నాగేంద్ల సుమతీ రత్నం, ఈపూరు ఇన్చార్జి ఈటీపీఆర్డీ నాగేంద్ల రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9966045613, 8106369726 నంబర్లకు ఫోన్ చేయాలని చెప్పారు.